కథానిక:

పిశాచభీతి

తిరిగి 18 సంవత్సరాలకు సర్వతి వెంకటచలం యింట్లో అడుగుపెట్టింది తమ్ముడు మూర్తితో బాటు- యిలా జరుగుతుందని ఆ విధివాళ్ళుగాని, ఆ గ్రామంవాళ్ళుగాని ఎవ్వరూ కలలో సైతం ఊహించలేదు

ఏదైతే జరగకూడనిది వీలుగాదో, జరగడాని కవకాశాలుండవో, జరగడం అసాధ్యమని నిర్ణయింప బడుతుందో అదే జరిగిందంటే వింతగా, విడ్డూరంగా చూడడం లోకాని కలవాటు—

వెంకటచలం ఊరికంతటికీ అవసరమైన "ప్రెపేటు" హోదాలో ఉంటుండేవాడు భక్కపలుచని శరీరం, ఊట్టుముడి-పొడగా క్రిందకు పంచకట్టి, కిట్టు చెప్పులు వేసుకొని బజారుకు బయలుదేరితే ఆయనకు మోకరిల్లని కోర్టుపక్షులుండవు - ముందు వెంకటచలం సలహాతో మిళితంగానిదే ఆ వూరినుండి యేఒక్క కేసుగూడా కోర్టు గడప త్రొక్కడానికి వీలులేదు—

ఊరి ప్రజలందరికీ ఆయనంటే వకవిధమైన భయం, వకవిధమైన గౌరవం, వకవిధమైన యీర్ష్య ప్రొద్దుగూకే సరికి యెదురోనుసలమ్మలువచ్చి ఆయనకుఅత్తా కోడళ్ళ తగాయిదాలను గురించి నివేదికలు తయారుచేసి యిచ్చి పోతుంటారు తల పెరసిన రైతుబాబులెందరో ఆయనతో గడ్డంకింద కట్టుపెట్టుకొని గంటలకొలది నిలబడి గుసగుసలాడి పోతుంటారు - ఎంత మందో పక్షాన్లు జాము జామున్నర ప్రొద్దు పోయే వరకూ ఆయనపాన్లో "పేరి" వేసి చర్చలు చేస్తూనే యుంటారు -

వెంకటచలానికి విసుగులేదు అందరి వాదనలూ వింటాడు యోగ్యతను బట్టి యెవరి కెంతవరకు సలహాలివ్వాలో యిచ్చి పంపుతాడు గ్రామంలో దాదాపు ఆయన మాట కెదురాడే ప్రాణిలేదంటే అతిశయోక్తి గాదేమో!

భార్యాభర్తల వ్యవహారాలు మొదలు కొని జీతగాడి వ్యవహారం వరకూ ఆ గ్రామంలోని ప్రతియింటి "రిపోర్టు" ఆయనకు హృద్గతమే - మామూలు మీసాల మూర్తి యీవంశంలో వెంకటచలం ఆ గ్రామంలో అడుగుపెట్టాడు ఆయన, ఆయన ముసలి తల్లి, ఆ గ్రామంలో అడుగుపెట్టిన ఆ అమృతక్షణ ప్రభావమేమో గాని రెండు సంవత్సరాలు పూర్తిగా నిండకముందే గ్రామస్థులందరికీ తలలో నాలికగా మారి పోయాడు వెంకట చలం

మూడు సంవత్సరాలు తిరగకోముందే ప్రక్కఊరి శివరామయ్య తన రెండో కూతుర్ని వెంకటచలానికిచ్చి పైభేదంగా పెళ్ళి చేసేశాడు—వెంకటచలం పట్టినది బంగారం, ముట్టినదిమెహిరిగా కలిసివచ్చే అదృష్టజాతకుడు—తరువాత సంవత్సరన్న రకల్లా వారి వివాహ ఫలంగా సరస్వతి కలిగింది—

యీ సంతోషంతోపాటు కొద్దిరోజులకే తల్లి మరణించడమనే విషాద మొకటి వెంకటచలాన్ని వన్నాడినా బలీయంగాక పోవడంవలన గానీయండి "ఆమె కేమండీ పండుబండ్రతోడేమవుతుంది' అనే గ్రామస్థుల ఆదరింపువలనగానీయండి వెంకటచలం వెంటనే కార్యోన్ముఖుడుగాకపోలేదు

తరువాత కొన్నాళ్ళకు "మూర్తి' వారి రెండవ సంతానం—

అటువంటి వెంకటచలం పెళ్లాన్ని పెళ్ళగొట్టాడనే వార్త నిద్రమంచాలమీద నుండి లేవకముందే ఆ రోజు ఉదయం గ్రామస్థులందరికీ తెలిసేటప్పటికి విస్తుపోయింది వూరంతా!

నలుగురికి చెప్పనేర్చినవ్యక్తి యిలా చేస్తాడని మొదట్లో నమ్మనివాళ్లెంతమందో ఉన్నారు— "వెంకటచలంగారంటే నిష్ఠావంతుడు మనిషి ఏంలోకం జరిగిందో యేమో! లేకపోతే ఆ పెద్దమనిషికేమన్నా పిచ్చిపట్టి పెళ్లాన్ని పెళ్ళగొట్టుతాడా?" అని కొందరు ముసలవ్వలు వేన్నాయి నొక్కులు నొక్కుకున్నారు-

ఔనులే చిన్నత్తయ్యా! పెద్ద మనిషి పెళ్లాం యేదిచేసినా పతివ్రతయే—దీనవాడి పెళ్లాం గుట్టుగా కాపురం గడుపుతుంటూ పొగుణ్ణి పలుకరించినా రంకు- యిట్లానే వుంటుంది లోకం యెన్నాళ్లు దాసుతుం దీరహస్యం? పాపం బ్రద్దలు కావడం యెప్పటికైనా తప్పనిదే— అని అమ్మలక్కలందరూ దొడ్లో గోడవద్ద కబుర్లు చెప్పుకుంటూ ముక్కుమీద వేసుకుంటున్నారు—

"ఏ పాపమూ యెరుగని ఎచ్చికల్లాలు- నీతమ్మలాంటివమ్మా యెన్ని చెరగొచ్చి నవే తల్లీ- పెద్దవాళ్ళంటే యెంత ఆదరం! యెంతభక్తి? అటువంటి యిల్లాలు వెంకటచలానికి మళ్ళీ యే జన్మలోనైనా దొరుకుతుందే? దరిద్రుడు " అని వితంతువులు దెప్పిపొడుచుకొని నివేదన పెడుతూ తులసికోట ముందు ఘోషలుతున్నారు—

ఆ రోజు ప్రొద్దుగూకుతూ అనే ఆలోచనలు గ్రామస్థులందరి చూపూ, వెంకటచలంగారింటివైపే ఒక్కసారి మళ్ళి నైతులోభార్య జేరానికొచ్చినవాళ్ళతో కెట్టి, నీళ్ళకావళ్ళు తెస్తూ జీతగాళ్లూ- చిట్టాలల్లుకుంటూ గస్తీతిరిగి యాదాదిగా పొలంలో ఒంటిట్లో పడుకొని చుక్కలు లెక్కపుచూస్తూ బుడ్డశీతగాళ్లూ యింకటచలం కుర్రలే మాట్లాడుతున్నారు కాని ప్రధానంగా గమనించదగిన దేమంటే వెంకటచలం మాత్రం చలనం లేకుండా మామూలుగా బజారువెంబడి రొమ్ము విరుచుకుంటూ తిరుగుతూనే వున్నాడు అడిగిన వాళ్ళకు సలహా చెబుతూ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వర్తిస్తూనే యున్నాడు మొదటిరోజున ఆ గంభీరమూర్తిని చూస్తే గ్రామస్థులెవరూ ధైర్యంచేసి "యిలా ఎందుకు జరుగవలసి వచ్చిందీ!" అని నోరెత్తి అడుగలేక పోయారు

క్రమంగా రోజులు గడుస్తున్నాయి వెంకటచలంలో మాత్రం మార్పేమీలేదు- తరువాత చిన్నగా, ఎవడో ఒక అంతరంగికుడు ఎవడో ఒక ముఖ్యుడు నిశ్శబ్దంగా నిర్జనంగా వున్నచోట బదుస్తూ రహస్యంగా మెల్లగా, ఆ విషయాన్ని గురించి కదపడం వెంకటచలం తూర్పీం భావాన్ని గ్రహించి యేదో చెప్పి చెప్పనట్లు విషయ మేమిటో అసలు బయటపెట్టకుండా తప్పించుకుపోవడం జరుగుతుండేది క్రమంగా సెలవు గడచి సంవత్సరాలలోకి పరుగులు తీసిందీకాలరథం వెంకటచలం గారి గ్రామంలో చాలాభాగం మరుపుకు వస్తున్నది వెంకటచలరిమాత్రం నిండుకుండలాగా తొణకడంలేదు తరువాత రెండు సంవత్సరాలు గడచినతరువాత, వెంకటచలం పెండ్లిచేసుకోవాలనే కోరిక వెలువరించాడు రాజు తలుచుకుంటే జెబ్బలకేం కొరవ? మూడోసారికి వెంకటచలం గృహస్థాశ్రమ పునస్వీకారంచేశాడు

మళ్ళీ వెంకటచలం జీవితం కొత్త పూవుల తోటలో కదనుత్రొక్కుతూ తూగడం ప్రారంభించింది

* * *

వెంకటచలం మొదటి పెళ్లాన్ని పెళ్ళగొట్టేటాటికి పెళ్ళాంతండ్రి శివరామయ్య చనిపోయాడు కాడుకు నారాయణకు వెంకటచలం తేసినపని జాచేసరికి వళ్ళు మండిపోయింది- తల్లి చనిపోయి నప్పటి నుండి తనకూ, తనఅక్కకూ తండ్రి యెంత ప్రేమంగా పెంచాడో జ్ఞప్తికి తెచ్చుకొని? అటువంటి అక్కకు వెంకటచలం జేసిన అవమానం తలచుకొని మండిపడ్డాడు- తండ్రి బ్రతికున్నరోజుల్లోనే వెంకటచలానికి నారాయణకు పచ్చిగడ్డిపేస్తే భగ్గుమనే అంతరంగిక క్రోధాలుండేవి-ఆమంటలో యీచర్య మరి రెండు యింధనాలను వేసింది- తన అక్కతప్పు చేసిందో వప్పు చేసిందో తాను నిర్ణయించదలచుకోలేదు భావ "నిజాయితీ" గల మనిషిగాడని అతనికి దృఢ విశ్వాసం- ఇంకేంగావాలి? అక్కకు అశ్రయ మిచ్చాడు భావమీద కత్తిగట్టాడు బాధోసులు, దోషాదోషాలు నిర్ణయించే బాధ్యత లోకానికి వదిలేశాడు

సరస్వతి, మూర్తి, పెరిగి పెద్దవాళ్ళవుతున్నారు- కాని! నారాయణకు దైవం అనుకూలించలేదు నాలుగు సంవత్సరాలు గడిచేటప్పటికి అక్క ఆకస్మికంగా మరణించింది- నారాయణ హృదయంలో పరివర్తనం వచ్చింది-యేంచయ్యాలో తోచలేదు కొంత అభిమానంచంపుకొని బావకు కబురు చేశాడు వచ్చి దినవారాలు జరుపుకొనవలసినది- అని కాని వెంకటచలంలో యింకా అభిమానపు పొంగు, ప్రతీకార వాంఛాదవానలమూ చల్లారలేదు- భావ మరది కోరికను తిరస్కరించి తన గ్రామంలోనే చెరువుగట్టుమీద నలుగురు-బ్రాహ్మణులకు కాళ్ళుకడిగి అయిందంటే అయిందనిపించాడు — తరువాత ముఖ్యులు, అంతరంగికులూ కొంతమంది వెంకటజలాన్ని హెచ్చరించారు "పిల్లల్ని తీసుకువచ్చి పెంచమని" కాని వెంకటచలం వారి సలహాకేమాత్రం గౌరవమీయలేదు

యింతలో వెంకటచలం రెండో పెళ్లాం గర్భవతిఅయింది. వెంకటచలం మరీ బిజ్జ బిసుకున్నాడు ఆ పిల్లలతో నాకేమీ సంబంధము లేదు అనే ధోరణిలో మాట్లాడడం ప్రారంభించాడు

యీ వార్తలు నారాయణ జాకాన్తూనేవున్నాయి—సరస్వతికిపదేళ్లునిండలేదు మూర్తి ఆరేళ్ళవాడు తానింకా అవివాహితుడు భవిష్యత్తంతా అగాధరంగాయున్నది స్నేహితులందరూ నారాయణను వివాహంచేసుకోమని ఒత్తిడిపెడుతున్నారు—"మామా!" నువ్వు పెళ్ళిచేసుకుంటావా? అని బిక్కమొగంతో సరస్వతి అడిగితే నారాయణ హృదయం తరుక్కుపోయేది స్వయంగా వండిపెట్టి అక్కపిల్లలను పెంచుతున్నాడు నారాయణ వీళ్ళను పెంచుతూపూర్వంలోలాగే కుటుంబం గడిచేదెలాగు? తండ్రి సంపాదించి పెట్టిపోయిన డెబ్బాళ్లు వస్తుంది?

నారాయణ కుటుంబాన్ని పోషించే విధానాలు పెరగడం ప్రారంభించాడు చిన్నప్పుడు నేర్చుకున్న సంగీతం ఉపయోగించింది కమ్మని గాత్రం నారాయణది సంగీత పాఠాలు చెప్పడం ప్రారంభించాడ సరస్వతిగూడా నేర్చుకుంటున్నది కుట్టు మిషను పనిగూడా వచ్చు నారాయణకు ఈరోండూ నారాయణకు కొంతధైర్యాన్ని కలిగించాయి- ఏవేవో ఆశలుపెట్టుకొని కాలం గడుపుతున్నాడు నారాయణ

* * *

వెంకటచలం రెండోభార్యకు నాలుగు మార్లు గర్భంవచ్చింది కాని సంతానం నిలవడమంటూలేదు— రెండుసెలలు పెరిగి పడిరోజులుండి, పుట్టిన మూడోరోజున, యిట్లా చస్తూనే యున్నారు—వెంకటచలం ఊహాసౌధాలకు పునాదులు కదలినవి మొదటిభార్యకైదయ్యమై పిల్లల్ని పీక్కుతింటున్న దే మోనని అనుమానం రెండవభార్యలో కలగడంప్రారంభించింది- ఇరుగుపొరుగమ్మలు "కాపచ్చు" "నిజమేమో" "అవునవునవును" అనే మాటలతో ఆమె అనుమానాన్ని రెచ్చగొట్టారు ఆమె వకసారి ధర్తతో చెప్పకుని కళ్ళనీళ్ళు పెట్టుకున్నది ఆ మాటలు వినగానే వెంకటచలం ఉలిక్కిపడ్డాడు— అతని విచారాన్నాదయంపై యిదొక బలమైన అఘాతంగా తగిలింది ఆ దెబ్బతో అతనిలో కొంత మానసిక పరివర్తనవచ్చే సూచనలు ప్రారంభమయ్యాయి

* * *

ఉదయం 7 గంటలయి వుంటుంది దినదినమూ విచారంతో క్రుంగిపోతున్న వెంకటచలం అప్పటికే లేచి బాత్లో కూర్చొని పళ్లు దోముకుంటూయున్నాడు- యింతలో ఒక పొడుగాటివ్యక్తి వచ్చి వెంకటచలానికి నమస్కరించి యెదురుగా కూర్చున్నాడు—

"నారాయణ పంపాడండీ! మా అమ్మాయికి యీడువచ్చింది పెళ్ళి చేసుకుంటారా? నన్ను చేయమంటారా? అని అడిగిరమ్మన్నాడు—పొడుగాటివ్యక్తి పైమాటలు చెపుతుంటే దగ్గరలో తలుపు చాటు నున్న వెంకటచలం రెండో భార్య విన్నది—

"ఊహూ!" అనిమాత్రం నిట్టూర్పు విడచి లోపలికి లేచిపోగానే భార్య "ఏమంటారు? ఆ పిల్లల మీలు జూస్తే నన్నా మనపిల్లలు బ్రతుకుతారేమో ఆలోచించండి" అని అంటున్నది—మొదటి నుండీ వెంకటచలంది వకరుచెప్తే వినిపించుకునే తత్వం కాదు—కాని! భార్య చెప్పిన మాటలకు తల వంచవలసివచ్చింది సంతాన పిపాస అతని దుఃఖమూ నాన్ని ఛేదించివేసింది జరిగిన చరిత్ర అతని ధైర్యాన్ని పూర్తిగా నిర్మూలించివేసింది

మొదటి భార్య దయ్యమై తన పిల్లలను మింగుతున్నదనేమాట గుర్తుకు రాగానే నుండి గుభేలు మన్నది సమయానికన్నీ స్మృతికి వచ్చాయి—"ఛఛ! అలా చేశాం! పెళ్ళి ముందు పిల్లని పిల్లవాణ్ణి తీసుకువస్తాను మన యింటికి"—అని భార్యతో చెప్పి పైకండ్ల వేసుకొని బాడుగకాటివ్యక్తితో బయలుదేరి వెళ్ళాడు— యీసంగతి ఆగ్రామంలో మరెవ్వరికీ తెలియదు

తిరిగి పదమూడు సంవత్సరాలకు మళ్ళీ సరస్వతి తమ్ముడు మూర్తి తో బాటు వెంకటచలం యింట్లో అడుగు పెట్టిందనగానే అందరూ వింతగా చూడ్డంలో వింతే మున్నది—

అదృష్టవంతుడు

(ఫ కాలం తరువాయి)

నాగలోకం వెళ్ళి ఒక వుంగరము తెచ్చి "ఈ ఉంగరము నీద్దరవుంటే ఏమికావాలన్నా అవుతుంది అని చెప్పి వెళ్ళిపోయింది

రామయ్య ఒక మైదానములోనికివచ్చి "ఇక్కడొక పట్టణము కావాలి దానికి నేను రాజుకావాలి అని కోరాడు ఆ పట్టణంఏలుతూ వాకురాణిగా ఒక అందమైనస్త్రీ కావాలని కోరాడు ఆరాణికి ప్రతిరోజూ సముద్రస్నానం చేయటం అలవాటు ఆమె ఎవరికీ కనబడకుండా అంతఃపురమునుంచి సముద్రానికో సొరంగము కావాలి అన్నాడు ఆమె సముద్రములో స్నానముచేసి తల ఆరబెట్టుకుంటూంది, ఆమెవెంట్రుకలు తళతళ మెరుస్తూపోతున్నాయి

అదారిని ఒకరాజకుమారుడు గుఱ్ఱము మీద పోతుంటే వెంట్రుక కనబడింది ఆవెంట్రుకచూసి "ఈవెంట్రుకే యింత అందంగావుంది ఈవెంట్రుకల అమ్మాయి ఎంత బాగుంటుందో ఆ మనుషుని నేను ఈ అమ్మాయినిచప్పితే మరొకరిని పెండ్లాడనమనుకుని యింటికి వచ్చి చెప్పాడు అటువంటి పిల్లకోసం జేళ్ళు వెతికారు ఎక్కడ దొరకలేదు ఒక ముసలమ్మ నేను తీసుకొస్తానని బయలుదేరి సముద్రం వొడ్డున తన కూతురు చనిపోయినదని ఏడుస్తూ కూర్చుంది ఇంతలో ఆమె స్నానానికొచ్చింది ఈ యేడ్పు విని యెందుకేడుస్తున్నావు ముసలమ్మ "అంది, ఆమె మరింత వెక్కి వెక్కి వెక్కి ఏడుస్తూ" నా కూతురు చని పోయింది నాకు ఎవరూ దిక్కులేరు" అన్నది పరేమాయింటికెకా యింటిపనులు చేస్తుందుగాని అని చెప్పి తీసుకు వెళ్లింది

అక్కడ వుంటూ రాజుగారి వుంగర ప్రభావం తెలుసుకొని ఎట్లయిన ఆ వుంగరము చేజిక్కించకుంటే పెరవేసుతుంది అనుకొని ఒకరోజు వాకు తలనొప్పిగా వుందో, దానికి యీ వుంగరము పెట్టుకుంటే పోతుంది అని చెప్పింది రాజుగారి వడిగి వుంగరము తీసుకొచ్చి పెట్టింది వెంటనే తేరు గూ పట్టణం వెళిపోవాలని కోరింది తిక్కుగానే వెళ్లిపోయి రాజకుమారునికి వుంగరప్రభావం చెప్పింది ఆ వుంగరము పెట్టుకొని ఆరాణి రావాలని కోరాడు ఆ పట్టణమంతా మైదానమవాలని కోరాడు రామయ్యకు పిచ్చి దెక్కి పిల్లని పట్టుకొని వూరూరా అడుక్కుంటున్నాడు

అక్కడ రాణి వాకు ఆరువేలల అన్నదానప్రతిముంది దానికి ప్రత్యేకం ఇవ్వాలాలంది రామయ్య పిల్లని పట్టుకొని ఈ వూరు చేరుకొన్నాడు. అన్నదానం చేస్తున్నారని విని అక్కడికెళ్లి భోజనం చేసి అరుగుమీద పండుకొన్నాడు పిల్లి పిల్లి ఒక ఎలుకను పట్టుకొని మీ రాజుగారి దగ్గర వుంగరం తీసుకొస్తే చంపను అని చెప్పింది అది పిల్లి గోడకంకెకు తగిలించియున్న వుంగరాన్ని తీసుకొచ్చింది. పిల్లి వుంగరాన్ని తీసుకవచ్చిం తరువాత దాని ప్రభావంవల్ల మళ్ళీ పట్టణం వచ్చింది రాణి వచ్చింది అదృష్టవంతుడవటం చేత మళ్ళీ రాజయ్యాడు

కథ కంచికి మన మింటికి

భారత గ్రామీణ జీవిత పరిశీలన

భారతగ్రామీణజీవితాన్ని రెండేళ్ల పాటు పరిశీలించడానికిగాను కొలంబియా విశ్వవిద్యాలయంనుంచి పంపుశాస్త్ర ప్రవీణులు కొందరు పైమాసంలో ఇండియాకు రానున్నారు విశ్వవిద్యాలయ సంఘ శాస్త్ర శాఖ అధ్యక్షుడైన డా॥ అబ్రహాం కార్డినర్ ఈ పరిశీలనలు ఏర్పాటు చేస్తున్నారు. మరికొందరు ప్రవీణులు పాకిస్తాను పోదున్నారట ఇక్కడికి వచ్చేవారు కనీసం ఒక సంవత్సరంపాటు ఒక భారత గ్రామంలోనేఉండి జనవాడి మరణ పర్యంతమూ హిందువుల జీవితంయొక్క వివిధ దశలు ఏవిధంగా ఉండేదీ తెలిసి చేస్తారట మరొక సంవత్సరం మరొక గ్రామంలో ఉండి ఇతర జాతులను పరిశీలిస్తారట

ఇండియాకు రానున్నవారు రెండేళ్ళ నుండి ప్రత్యేక శిక్షణపొందుతూ హిందూ స్థానీ నేర్చుకొని, ఇండియాను గురించి ప్రత్యేక విషయాలు తెలుసుకొన్నారట

పైనాకూడా ఇలాగే ప్రవీణులను పంపాలనుకొంటే అక్కడి పరిస్థితులను అనుసరించి ఆ ప్రయత్నం మానవలసి వచ్చిందట

సముద్రగర్భంలోకి శాస్త్రజ్ఞుని యాత్ర

మైలు లోతున అతడు చూసిన వింతలు

అమెరికా దేశస్థుడు, శాస్త్రవేత్తయిన డాక్టర్ ఓటిస్ బార్టన్ అనేఆయన ఇటీవల కాలిఫోర్నియాయొద్ద పసిఫిక్ సముద్రజలాలలో, ఒక మైలు లోతు కిలోమీటరు చొచ్చుకుపోయి, మనం కనీ, వినీ ఎరుగని ఎన్నో జలచరాలను చూసి, ఫీలింతీశాడు

స్వచ్ఛమై, విపరీతమైన ఒత్తిడిగల ఆ జలాలలో, ఆ జలచరాలు ధగధగ మెరిసిపోతూ ఉన్నవట ఒక్కొక్కక్షణంలో బాటికొంటికి అతని కండ్లు బైర్లు గ్రమ్మినవట

బార్టన్ ఉక్కుతో నిర్మించిన ఒక పెట్టెమాదిరి దానిలో కూర్చుని ఈ ఘనకార్యం చేశాడు ఆ పెట్టెలోనికి ఒక ఓడలోనుంచి వెలిపోను తీగ అమర్చారు పెట్టెలోనుంచి బయటకు చూసేందుకు 8 అంగుళాల మందంగల స్ఫటికశిలల (క్వార్ట్జ్)తో చేసిన కిటికీలు అమర్చారు అందులో వెలుతురుకోసం ఎలెక్ట్రిక్ బల్బుకూడా పెట్టారు అతడు ఉన్నిబట్టలు వేసుకొని చేతులకు మందమయిన రబ్బరు తొడుగులు తొడుకొన్నాడు సముద్రజలాలలో చలికి వళ్ళుకొంకర్లుపోయిందట 4 100 అడుగులు లోతుకు వెళ్ళేసరికి బల్బు కూడి పోయిందట మొత్తం 2 గంటల 19 నిమిషాలసేపు అతడు సముద్రగర్భంలో ఉన్నాడు అతడు లోపల ఉన్నంతసేపూ టెలిఫోను ద్వారా తాను చూస్తున్నదంతా బయటికి చెప్పాడు అతడు ఆయా జలచరాలను గురించి చేసిన వర్ణనలు ఇవతల వికి వారికి పంభ్రమాశ్చర్యాలు కలిగించాయి

4,500 అడుగులలోతున కి నిమిషాల సేపు విశ్రమం అనంతర, ఓడలో గల క్రేన్ ద్వారా బార్టన్ కూర్చున్న పెట్టెను పైకి ఎత్తివేశారు. తోటిశాస్త్రజ్ఞులు బార్టన్‌కు వెంటనే ఉష్ణంకలిగించే దానీయాలిచ్చి, అతని అవయవాలు చలికి కొంకర్లు పోయినందున వళ్ళుపట్టి వేడిమి కలిగించారు

అంతాఅయిన తర్వాత బార్టన్ తాను చూచిన ద్యమైన, నమ్మశక్యంకాని ప్రపంచం చూశానన్నాడు

శ్రీ బృందావనం రంగాచార్య



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షతను భారత ప్రభుత్వం ఏర్పాటుచేసిన విశ్వవిద్యాలయాల పరిశీలన సంఘం, తాము తయారుచేసిన నివేదికను భారత ప్రభుత్వ విద్యాశాఖమంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్‌కు సమర్పించినప్పటిదృశ్యం ఇందులో కానవచ్చేవారు వరుసగా ప్రొఫెసర్ ఎస్ కె నిద్దాంత, అలిఘర్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ జకీర్‌హుస్సేన్, భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖ కార్యదర్శి డాక్టర్ శారాచంద్, రాధాకృష్ణన్ ఆజాద్, అమెరికాలో పూర్వం విద్యాశాఖ కమీషనరుగా పనిచేసిన డాక్టర్ జె జె టిగర్ట్

ఐర్‌లో భారత రాజప్రతినిధిగా నియమింపబడిన వి కె కృష్ణమీనన్ ఆక్షేత్రస్థితునికి అధికారపత్రాలు సమర్పించిన సందర్భంలో ఆయనకు ఆక్షేత్రసైనికులు గౌరవవందనం చేసినప్పటి దృశ్యం

ఇపుడు మంచి నోటి సువాసన

... నిమిషాలవరకే కాదు

గంటల కొలదీ గూడ

శాస్త్ర పరిశోధనలవల్ల నూటిలో 80 కంటె హెచ్చు మందికి-నోటి దుర్వాసన నివారింపబడినది నిమిషాలవరకే కాదు-గంటలకొలదీ-ఎట్లా? ఒకసారి లిస్టరిన్ టూత్ పేస్టుతో -

దీనిని ఏ యితర దంతధావన ద్రవ్యముతోగూడ పోల్చిచూడండి.

కొత్త లిస్టరిన్ టూత్ పేస్టు వాడితే మీ నోటి సువాసనతో నవ్వుల కాంతితో మీవుదగ్గరవున్నవుడు ఎంతో మనోహరంగా వుంటుంది అది ఎండ్లను తెల్లపరచును నోటికి మంచి సువాసన చేకూర్చును మనోల్లాసమురలిగించు కొత్త లిస్టరిన్ టూత్ పేస్టు

ప్రత్యేకముగా నురుగు ఇచ్చు మంచి నోటి సువాసన

క్రొత్త లిస్టరిన్ టూత్ పేస్టు మీ పండును శుభ్రపరిచి పరిమళావణ్యములో విగసిగలాడునట్లు చేయును దాని నురుగు ఎక్కువకాలము మీనోటికి మంచి వాసన చేకూర్చును

క్రొత్త నోటి సువాసన

57 B